తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం

ఏర్గట్లలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెంజల్‌లో..

బోధన్/ ఏర్గట్ల/ నందిపేట్/ మాక్లూర్/ రెంజల్/ నవీపేట/ డిచ్‌పల్లి/ ఇందల్వాయి /సారంగాపూర్, సెప్టెంబర్ 17: హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ జిల్లాలోని పలు మండలాల్లో మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశాయి. డిచ్‌పల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బాజిరెడ్డి జగన్, సాంబార్ మోహన్, శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, పద్మారావు, లింగం, రమాకాంత్, శ్రీనివాస్, పుష్పాల గీత, యేసుమణి పాల్గొన్నారు. రూరల్ మండలంలోని మల్లారంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, మాజీ సర్పంచ్ నగేశ్ పాల్గొన్నారు. బోధన్ గంజ్ రోడ్డు కమాన్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సెల్ సభ్యుడు పెర్క రామకృష్ణ, బీఆర్ఎస్ బోధన్ పట్టణ కార్మిక విభాగం అధ్యక్షుడు రవిశంకర్‌గౌడ్ తమ పిల్లలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఏర్గట్ల బస్టాండ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. సొసైటీ చైర్మన్లు బర్మ చిన్న నర్సయ్య, పెద్దకాపు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ సింగసారం గంగారాం, పార్టీ నాయకులు పాల్గొన్నారు. నందిపేట్‌లోని వెల్మల్ చౌరస్తాలో తల్లి తెలంగాణ విగ్రహానికి పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల లసాగర్, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాజన్న, సీనియర్ నాయకుడు బాలగంగాధర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని బోర్గాం(కె) గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు సుక్కి సుధాకర్, గోపు రంజిత్, తిరుమల నర్సాగౌడ్, మేకల గంగాధర్, అశోక్, శ్రీధర్, గంగాధర్‌గౌడ్, కృష్ణ, మహేశ్, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. రెంజల్ మండల కేంద్రంలో తెలంగాణతల్లి విగ్రహానికి పార్టీ మండలాధ్యక్షుడు భూమారెడ్డి, తెలంగాణ శంకర్, నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. నవీపేట మండల కేంద్రంలో పార్టీ నాయకులు న్యాలకంటి అబ్బన్న, దొంత ప్రవీణ్‌కుమార్, సౌద శ్రీనివాస్, గైని సతీశ్, లోకం నర్సయ్య, పీతంబర్, శ్యామ్ తదితరులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ మండలం మల్లారంలో..

బోధన్‌లో ..

నవీపేటలో ..

మాక్లూర్ మండలం బోర్గాం(కె)లో క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బోధన్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

జిల్లా కేంద్రంలోని వినాయకుల బావి వద్ద భక్తులు

నగరంలోని వినాయకుల బావిలో గణేశ్ నిమజ్జనం..

జిల్లా కేంద్రంలోని శ్రీస్నేహశీల గణేశ్ మండలి వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నగరంలో వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు

నగరంలో వినాయకుల బావి వద్ద ..

వినాయకా.. సెలవిక

నమస్తే తెలంగాణ, యంత్రాంగం, సెప్టెంబర్17: జై గణేశా... జైజై గణేశా నామస్మరణతో జిల్లా మార్మోగింది. నవరాత్రుల సందర్భంగా మండపాల్లో కోలువైన గణనాథుడి విగ్రహాలను వైభవంగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు లంబోదరుడిని కీర్తిస్తూ భజనలు, నృత్యాలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో స్వామివారి విగ్రహాలను ఊరేగించి స్థానిక చెరువులు, వాగులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. జిల్లా కేంద్రంలో ఇందూరు సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో దుబ్బ చౌరస్తాలో మండలి అధ్యక్షుడు బంటు గణేశ్ జెండా ఊపి ప్రత్యేక పూజలు చేసి గణేశ్ శోభాయాత్రను ప్రారంభించారు. రథాన్ని 15ఎడ్ల జతలతో పాటు భక్తులు లాగారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. శోభాయాత్ర మార్గంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పులిహోర, వెజ్ బిర్యాని, శనగలు, ఉప్మా, తాగునీరు, అరటిపండ్లు వితరణ చేశారు.

బోధన్‌లోని శివాలయంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి శోభాయాత్రను ప్రారంభించారు. సార్వజనిక్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతిష్ఠించిన గణపతి విగ్రహానికి, శోభాయాత్ర ప్రధాన రథానికి ఆయన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సార్వజనిక్ గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్‌తో కలిసి పూజలు చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చిన్న గణపతులను, రుద్రూర్ రోడ్డులో ఉన్న పసుపువాగులో పెద్ద విగ్రహాలను నిమజ్జనం చేశారు. బోధన్ సార్వజనిక్ గణేశ్ ఉత్సవ కమిటీ వినాయకుడి లడ్డూను వేలంవేయగా బోధన్ మండలం ఎరాజ్‌పల్లి గ్రామానికి చెందిన చిన్నోల్ల సాయారెడ్డి రూ. 1.40 లక్షలకు దక్కించుకున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి లడ్డూను అందించి అభినందించారు. నవీపేట మండలంలోని యంచ గోదావరి నదిపై నిమజ్జనం కోసం జిల్లా అధికార యంత్రంగా క్రేన్లను ఏర్పాటు చేసింది. అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్‌తోపాటు, నిర్మల్ జిల్లా అధికాలు పర్యవేక్షిస్తున్నారు. బ్రిడ్జిపై బుధవారం సాయంత్రం వరకు నిమజ్జనం కొనసాగే అవకాశాలు ఉన్నాయి. రెంజల్ మండలంలోని రెంజల్, సాటాపూర్, దూపల్లి, వీరన్నగుట్ట తదితర గ్రామాల్లో గణనాథులను నిమజ్జనం చేశారు. నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గోదావరి నదిలో భారీ గణనాథులను నిమజ్జనం చేశారు.

నందిపేట్ మండలం ఉమ్మెడ గోదావరి వద్ద ..

ఏర్గట్ల మండలం బట్టాపూర్‌లో..

పోతంగల్‌లో ..

రెంజల్‌లో గణేశ్ శోభాయాత్రను ప్రారంభిస్తున్న గ్రామపెద్దలు

సాలూరా మండల కేంద్రంలో ..

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

నమస్తే తెలంగాణ, యంత్రాంగం, సెప్టెంబర్17: భారత యూనియన్‌లో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విలీనమైన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజాపాలన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను అధికారులు ఎగరవేశారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగరంలో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీ కల్మేశ్వర్

ముప్కాల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

కమ్మర్‌పల్లి మండలపరిషత్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీవో

నవీపేట తహసీల్ కార్యాలయం వద్ద..

ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి

కంఠేశ్వర్/సుభాష్‌నగర్/ కోటగిరి/ చందూర్/బాల్కొండ/మాక్లూర్/ఏర్గట్ల, సెప్టెంబర్ 17: జిల్లాలో విరాట్ విశ్వకర్మ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను పాత గంజ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ గుప్తా హాజరయ్యారు. కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చందూర్, రుద్రూర్‌లో విశ్వకర్మ సంఘాల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. బాల్కొండ మండలంలోని అన్ని గ్రామాల్లో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని విశ్వకర్మ సంఘ సభ్యులు పాల్గొన్నారు. మాక్లూర్ మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో విశ్వకర్మ జయంతిని విశ్వకర్మలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించారు. విశ్వకర్మ సంఘం సభ్యులు గోపాల్, అరుణ్, శేఖర్, ప్రవీన్, అవినాష్ విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఏర్గట్ల, తాళ్లరాంపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు విశ్వకర్మ జయంతి నిర్వహించారు.

జిల్లా కేంద్రంలో విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న అదనపు కలెక్టర్

ఏర్గట్ల మండల తాళ్లరాంపూర్‌లో విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు

సంక్షిప్తంగా..

- **మోస్రా ఎంపీడీవోగా ప్రవీణ్‌రెడ్డి:** మోస్రా (చందూర్), సెప్టెంబర్ 17 : మోస్రా ఎంపీడీవోగా ప్రవీణ్‌రెడ్డి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ధర్పల్లి ఎంపీడీవోగా పనిచేసిన ఆయన బదిలీపై మోస్రాకు వచ్చారు.
- **నేడు జెండా జాతర ముగింపు:** సుభాష్‌నగర్, సెప్టెంబర్ 17: నగరంలో ఈ నెల 4న ప్రారంభమైన జెండా జాతర ఉత్సవాలు బుధవారం ముగియనున్నాయి. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపుగా పూలాంగ్ బ్రిడ్జి వరకు తరలించడంతో జాతర ఉత్సవాలు పరిపూర్ణమవుతాయి. మంగళవారం జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- **సీనియర్ న్యాయవాది మృతికి సంతాపం:** వినాయక్‌నగర్, సెప్టెంబర్ 17: బార్ అసోసియేషన్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది దండముడి కృష్ణ మృతికి అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ సంతాపం వ్యక్తంచేశారు. మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించి సంతాప తీర్మానం చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు. జిల్లా కోర్టు హాలు నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, జిల్లా జ్యుడీషియరి తరపున సంతాపం వ్యక్తం చేశారు.
- **పేకాట స్థావరంపై పోలీసుల దాడి-** వినాయక్‌నగర్, సెప్టెంబర్ 17: జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్ట ప్రాంతంలో పేకాటస్థావరంపై సోమవారం రాత్రి తన సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ మంగళవారం తెలిపారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.21,350 నగదుతోపాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడినవారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.
- **జిల్లా కోర్టు చౌరస్తా వద్ద జెండావిష్కరణ:** వినాయక్‌నగర్, సెప్టెంబర్17: జిల్లా కోర్టు చౌరస్తాలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత ప్రథమ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ దూర దృష్టితోనే తెలంగాణ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై విముక్తి పొందిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.
- **రామస్వామికి నివాళి-** మోర్తాడ్, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద మంగళవారం మండల దళిత సంక్షేమ సంఘం నాయకులు పెరియర్ రామస్వామి నాయకర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మల్లూరి రాజారాం, బాబురావు, గంగాధర్, రవి, రాజు, కాశన్న తదితరులు పాల్గొన్నారు.
- **నేడు విద్యుత్ సమస్యల పరిష్కరం-** ఏర్గట్ల, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహిస్తామని ట్రాన్స్‌కో ఏఈ సురేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ సరఫరా, బిల్లుల విషయంలో సమస్యలుంటే ఉన్నతాధికారుల సమక్షంలో దరఖాస్తులు చేసుకొని పరిష్కరించుకోవాలని సూచించారు.
- **ఎస్సారెస్పీని సందర్శించిన ప్రభుత్వ సలహాదారు -** ముప్కాల్, సెప్టెంబర్17: ఆదిలాబాద్ పర్యటనకు వెళ్లి తిరిగి వస్తుండగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టునుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మంగళవారం సందర్శించారు. జల విద్యుత్పత్తి కేంద్రం సందర్శించి జెన్‌కో అధికారులతో మాట్లాడారు. అనంతరం జెన్కో అధికారులు షబ్బీర్ అలీని సన్మానించారు.
- **'విలీన దినమే' -** మాక్లూర్, సెప్టెంబర్ 17: సెప్టెంబర్ 17 విలీన దినమేనని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డు గంగాధర్ అన్నారు. మంగళవారం మండలంలోని మానిక్‌బండార్‌లో మండల కమిటీ సదస్సు నిర్వహించి మాట్లాడారు. సెప్టెంబర్ 17ను విలీన దినంగా పాటించాలన్నారు.
- **ఎన్నిక–** భీమ్‌గల్, సెప్టెంబర్ 17: మండలంలోని బాబానగర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ పీఆర్టీయూ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

వీరుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి

కోటగిరి/సిరికొండ/ఇందల్వాయి, సెప్టెంబర్ 17: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుల విగ్రహాలను హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని సీపీఐ కోటగిరి మండల కార్యదర్శి విఠల్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విఠల్‌గౌడ్, నల్ల గంగాధర్, బుడాల రాములు తదితరులు పాల్గొన్నారు. భూమి,భుక్తి కోసం జరిగిన శ్రామిక విముక్తి పోరాటమే తెలంగాణ సాయుధరైతాంగ పోరాటమని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకుడు ప్రభాకర్ అన్నారు. మంగళవారం సిరికొండలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర నాయకుడు పిట్ల రామకృష్ణ , రమేశ్, దామోదర్, బాబన్న, రమేష్, అనిశ్, కిశోర్, అశీష్, బాల్‌రెడ్డి, ఎర్రన్న, కిషోర్, కిషన్, గంగారాం, భూమేశ్ పాల్గొన్నారు. ఇందల్వాయిలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) జిల్లా నాయకుడు సాయాగౌడ్, మురళి,రాజేందర్, మోహన్, రాందాస్, సుగుణ, లక్ష్మి, గంగాధర్, సుజాత పాల్గొన్నారు.

ఎస్సారెస్పీలోకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

మోర్తాడ్, సెప్టెంబర్ 17: ఎగువ నుంచి ఎస్సారెస్పీలోకి 10,735 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు(80.5టీఎంసీలు)కాగా, మంగళవారం ప్రాజెక్ట్‌లో 1091అడుగులు(80.501టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. ప్రాజెక్ట్ నుంచి 10,735 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతోంది. కాకతీయ కాలువకు 6800 క్యూసెక్కులు, లక్ష్మీకాలువకు 200 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, సరస్వ తీకాలువకు 550 క్యూసెక్కులు, వదర కాలువకు 2వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గుత్ప ఎత్తిపోతల స్టేజ్–1కు మంగళవారం నీటివిడుదల చేశారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

ధర్పల్లి, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులకు ఎంపీడీవో బాలకృష్ణ భూమిపూజ చేశారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి అందించిన సీడీపీ నిధులు రూ. 5 లక్షలతో సంపు, బోరు మోటరు తదితర పనులను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, నాయకులు చెలిమెల శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు జిల్లా విద్యార్థి

ఖిలీల్‌వాడి, సెప్టెంబర్ 17 : రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లో యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14, 15వ తేదీల్లో రాష్ట్రస్థాయి 11వ యోగా చాంపియన్‌షిప్ –2024 పోటీలు నిర్వహించగా విజయ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. నాల్గో తరగతి విద్యార్థి ఎం.అన్షుల్ బంగారు పతాకాన్ని సాధించి, అక్టోబర్ 24 నుంచి 28 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల యాజమాన్యం, కార్యదర్శి అమృతలత అభినందించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ధర్పల్లి/సారంగాపూర్/రుద్రూర్/వేల్పూర్, సెప్టెంబర్ 17 : 'స్వచ్ఛత హీ సేవ' కార్యక్రమంలో భాగంగా ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో బాలకృష్ణ, అధికారులు మంగళవారం మొక్కలు నాటారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేయించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏపీఎం సునీత, ఏపీవో వినోద, ఏఈ బాలాజీ, పంచాయతీ కార్యదర్శి సైపుద్దీన్, నాయకులు లోలం గంగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. రూరల్ మండలంలోని జలాల్‌పూర్, మల్కాపూర్(ఎ) గ్రామాల్లో ఎంపీవో ఎక్బాల్ మొక్కలు నాటారు. రుద్రూర్ మండలంలో అధికారులు, నాయకులు మొక్కలు నాటారు. మాజీ జడ్పీటీసీ గంగారాం, వింజో మాజీ చైర్మన్ పత్తి రాము, ఎంపీడీవో సురేశ్ బాబు పాల్గొన్నారు. వేల్పూర్ గ్రామంలో అధికారులు మొక్కలు నాటారు. కార్యదర్శి వినోద్, అశోక్, అధికారులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు

ధర్పల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో బాలకృష్ణ అధికారులు

మాలివాడ స్కూల్ ఆవరణలో పాము ప్రత్యక్షం

కోటగిరి, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని మాలివాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి మంగళవారం ఓ పాము కనిపించడంతో విద్యార్థులు భయాందోళన చెందారు. పాఠశాలకు ప్రహరీలేకపోవడంతో పాము వచ్చినట్లు హెడ్‌మాస్టర్ శానం సాయిలు తెలిపారు. స్కూల్ పక్కన గడ్డి, ముళ్లపొదలు పెరిగిపోవడంతో పాములు సంచరిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రహరీ నిర్మించి పాముల బెడద నుంచి కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★అనఘా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F), అర్హత (డిగ్రీ) సాలరీ 15,000/- Month మరియు అనుభవం గల ఎలక్ట్రిషన్ (డిప్లొమా ఎలక్ట్రిషన్) సాలరీ 15,000/- Month కావలెను. ఆసక్తిగలవారు వెంటనే ఐడి ప్రూఫ్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్‌తో నేరుగా సంప్రదించగలరు.
NTZ-340395

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.